చిన్నకథ

"నీ చరణముల నడియాటలో—
నీ మృదు కోమల హృదయ కుసుమము,
తేలియాడే దివ్య పథమున
మధురిమలు వర్షింపవా? ...నా
హృదయ వీణలో కోటి రాగాల్మోయవా?..."

పాట మృదు మధురముగా సాగిపోతూ అప్పు త్వాన్ని వర్షిస్తోంది. అది ఆ రాజబాటను పోయే అలాంగోపాలాన్ని ఇట్టే ఆకర్షించగలిగింది. ఆ పాట వింటుంటే ప్రతివారి మనస్సూ స్వర్గధామంలో విహరిస్తున్నట్లయింది. రాజమందిరంలోని పరిసరమంతా ఆ దివ్య గానానికి అబ్బురపడి, పరిత్వంతో మైమరచి అట్లానే అచేతనంగా బయుండిపోయారు. మనసుల్ని మరపించి, మధుసుల్ని కురిపించే ఆ పాట అక్కడి వారందర్నీ మోహితుల్ని చేసివేసింది.

అదేసమయంలో అంతఃపురంలో రాజనర్తకి పద విన్యాసంతో చక్రవర్తిని మైమరపించ జేస్తూంది. సృష్టి సౌందర్యాన్నంతటినీ తమోకరించుకుని నిర్మించిన శిల్పంలా ఆమె తులిపోతోంది. ఆ దివ్య సౌందర్యరాశిని, నాట్యాన్ని వీక్షిస్తూ పరవశుడై ఒడ లెరుంగని స్థితిలో కడివున్నాడు పాదుషా! అరమోడ్పు కన్నులను పైకెత్తి, అంజలి ఘటించి నృత్యం చేస్తూన్న రాజనర్తకి జరీనాకు ఆ పాట నెమ్మదిగా వినిపించింది. దీక్షగా వినసాగింది. ఆమె గడగడ వణకసాగింది. హృదయాన్ని వేయి రంపాలతో కోస్తున్నట్లయింది. ఆ విశాల నేత్రాలనుండి కన్నీరు జల జల నేల రాలాయి— కాలు కదిలిస్తే కాదు! నృత్యం ఆపివేసింది.

"ఆపివేశావేం జరీనా! గుండెల్లో కోరిక తీరేదా? ...అయితే కోరుకో — ఈ రాజ్యం, ధనం, సర్వం నీ సొత్తు. ఈ పాదుషాకూడా—"

కథం సమస్తావస్థలో నున్న చక్రవర్తి తూలుతూ అన్నాడు. వెంటనే అక్కడినుండి పారిపోవాలనుకుంది. కాని తన అంతస్తూ — స్థాయీ ఆమెను అట్లానే నిల్చునేటట్లు చేసినవి. నెమ్మదిగ దాసీని పిలిచి అడిగింది :

"ఆ పాడుతున్న దెవరో తెలుసా?"

"తెలిదమ్మా! ...ఏ దేశం నుండి వచ్చారో మీమో! ఎవ్వరికీ తెలియదు. పాపం! మోహపాశంలో చిక్కుకుని పిచ్చివాడైనట్లున్నాడు!"

"సరే—నువుపోయి అతన్ని వెంటనే వేరొక పోటికి పొమ్మని చెప్పు."

"ఏదో తన మానాన్ని తాను పాడుకుంటూ, పలుగురికీ తన గానామృతాన్ని పంచి యిస్తున్నాడే! అతన్ని పొమ్మంటం ఎందుకమ్మా?"

"అది కాదు పూర్! అత నిక్కడ నుండి తక్షణమే వెళ్లిపోవాలి. పోయి త్వరగా చెప్పు—"

"సరేనమ్మా" అని దాసీపోయి ఆ గాయకునితో చెప్పింది. ఆతడు పిచ్చివానిలా నవ్వుతూ:

"నేను వెళ్లిపోవాలని రాజనర్తకి ఆజ్ఞా? ...సరే కాని ఎందుకూ?" అన్నాడు.

"చక్రవర్తి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సమయంలో వారి విశ్రాంతికి భంగం కలిగిస్తుంటే చాలా ఆగ్రహపడతారు."

జూబుతే, యిది పాదుషావారి విశ్రాంతి మందిరం గోయకుడు ప్రశ్నించాడు.

ఊహూ! ఇది రాజనర్తకి జరీనా భవనం. ఆమె తన నటనా చాతుర్యంచేత, సౌందర్యంచేత మహారాజ మనస్సును గెలుచుకుంది. ఒక్క నిమిషం ఆమెను విడిచి వుండలేదు పాదుషా!"

"ఓహో! మీ రాజనర్తకి అంత సౌందర్యవతి అన్నమాట!" అని ముందుకు సాగిపోతూ ఆ భవంతికేసి తలెత్తి చూశాడు. సౌధోపరి భాగంలో అందాలు చిందుతోన్న సౌందర్యరాశి అతని కంటబడ్డది. పరిశీలనగా చూశాడు. అంతే! ఆగిపోయాడు. ముందునకు అడుగు వేయలేకపోయాడు. గత స్మృతులన్నీ అతనిలో గిర్రున తిరిగాయి. చిరకాలంగా తాను చేసే తపస్సు ఫలించిం దనుకున్నాడు. ఆనందంతో హృదయం బరువెక్కింది. "నలినీ!" అంటూ ఆ భవంతి వైపుకు పరుగెత్తాడు. పిచ్చివాడు తమ మందిరం వైపు రావడం చూచి మందిరం కనాటములు మూసివేయజేసింది దాసి! — రాజనర్తకి కండ్లు మూసుకుంది.

* * * *

అప్పటికి మురాదాబాదు చిన్న పూరు. ఆ గ్రామంలో నివసించేవా రందరికీ జీవనోపాధి వ్యవసాయం. నలుగురూ నాలుగు పనులూ చేసుకుంటూ సమష్టిగా చీకూ చింతా లేకుండా జీవిస్తున్నారు. ఆ సమయంలో మొగల్ పాదుషా జహాంగీరు గద్దెక్కి హిందూదేశా న్నంతటినీ పరిపాలిస్తున్నాడు. వినోదాలన్నా, విలాసాలన్నా ఆయనకు మక్కువ ఎక్కువ. అందమైన వనితల్ని తన జనానాలో చేర్చించుకుని మురిసిపోయేవాడా ప్రభువు. ఆయ నొక సమయంలో విలాసార్థం తన రాజ్యంలో పర్యటిస్తూ, మురాదాబాద్ వద్ద ఆగవలసి వచ్చింది.

గ్రామానికి అల్లంత దూరంలో పాదుషావారు గుడారాలు వేయించారు. చక్రవర్తిగారి కనిప్రత్యేకంగా నొకదాన్ని నిర్మించారు. దాన్లో— చుట్టుప్రక్కల సామంతులు తెచ్చిన కాన్కలన్నీ అందంగా అమర్చి పాల నురుగులా—తళ తళలాడే సోఫాలు చుట్టూ పరిచారు. సకల వినోదాలు అందులోనే జరిగేటట్లు అమర్చి నొకర్లు పాదుషా వారి మెప్పును పొందగలిగారు.

సాయంత్ర మయింది. సంధ్యా కాంతులు సింధూర రేఖల్లా జగత్తు నలంకరిస్తున్నాయి. దూరాన నీలి కొండలు వల్కుటి యెండలో మిలమిల మెరుస్తూ దర్శనీయంగా గోచరిస్తున్నాయి. అంత వరకూ లోకాలకు వెలుగును ప్రసాదించి, ప్రాణికోటికి మేలుచేసే సూర్యభగవానుడు తన పని ముగించుకుని అస్తాద్రి మాటునకు పోతున్నాడు. వేదనల్తో తపన జెందు జనులను తన చల్లని కౌగిలిలో లాలించడానికి చంద్రుడు నుబుల్తో దోబూచులాడ్తూ నెమ్మదిగా పైకి లేస్తున్నాడు. అంతవరకూ విలాసాల్లో మునిగితేలిన పాదుషావారు చాలా అలసిపోయారు. విలాసపరు లందరి ముఖాల్లోనూ ఆ రేఖలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. వెంటనే "చాలించమని హుకుం చేశారు పాదుషావారు. అందరి వదనాల్లోనూ సంతోషం తొణికిసలాడింది. విలాసవతు లొక్కరొక్కరే తమ నిలయాలకు చేరుకున్నారు.

"బడలికగా వుంది. ప్రక్క సిద్ధంచేయి అబ్దుల్!" అంతరంగిన సేవకుని ఆజ్ఞాపించారు చక్రవర్తి! ముఖమల్ సోఫా సర్ది, మెత్తని పట్టు దిండ్లు సరిచేసి, చెంతనేవున్న నువర్ణ కలశాన్ని మధువుతో నింపి. "దయచెయ్యండి హుజూర్!" అన్నాడు అబ్దుల్. అప్పటికి పూర్తిగా చీకటి పడిపోయింది. వెన్నెలమాటున జారిపోయే చీకటి తెరలు అంతటా వ్యాపించుకున్నాయి. మధుపాత్ర నందుకుని, ఒక్క నిమిషంలో భాళీ చేసి, మత్తుగా పక్కమీదకు ఒరిగిపోయాడు పాదుషా!

అర రాత్రికి పైగా దాటింది. చక్రవర్తికి కొద్దిగా తెలివి వచ్చింది. నలుదిక్కులా కలయచూశాడు. నౌపుకర్లందరూ గాఢ నిద్రలో మునిగి వున్నారు. నిశ్చల ప్రశాంతితో నిండుకున్న నిశీథాన్ని శ్లాఘిస్తూ లేచి వెలుపలకు వచ్చాడు. ఆకాశమంతా నిర్మలంగా వుంది. నీలంపు తెరనీడ నిగనిగలాడే ఆణిముత్యంలా చందమామ ప్రకాశిస్తున్నాడు. చుట్టూ వచ్చని చేలన్నీ పసిమి వర్ణాన్ని పులుముకొని ఇటు నటూ వూగిసలాడుతున్నాయి. ఆ పండు వెన్నెల్లో వెలిగే ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ, మహారాజు తన్మయత్వంతో నిలుచుండిపోయాడు.

మెల్లగా వినవచ్చే గజ్జల మ్రోత ఆతని నిశ్చలతకు భంగం కలిగించింది. ఇంత అర్ధరాత్రిలో వినవచ్చే ఆ ధ్వని వింటూ పాదుషా చాలా ఆశ్చర్యపోయాడు. "ఈవంటి సమయాల్లో నృత్య గానాల్లో విహరించేవా రెవరా?" అనుకుంటూ నెమ్మదిగా ఆ ధ్వని వినవస్తున్న వైపు సాగిపోయాడు. ఆ మ్రోత దగ్గ రవుతున్నకొలదీ మహారాజు హృదయం తీవ్రంగా స్పందింప నారంభించినది. మృదుమధురంగా వినవచ్చే ఆ ధ్వనిని వింటూ పోయి ఆ చోటు చేరుకున్నాడు చక్రవర్తి.

అది ఒక దేవాలయం. ఆ గ్రామంలోని హిందువందరూ కలసి పూరి వెలువల నిర్మించుకున్నదైన మందిరం. ఆ మందిరం చుట్టూ వివిధ రకాల లతాని కుంజారులు అల్లుకుని వున్నాయి. ఆ వన మధ్యంలోగల మాలతీ లతకు ఆవలివైపున, యిరువురు వ్యక్తులు కనిపించ సాగారు. ఆచోటు నుంచే వినవస్తున్నదా మృదు మధుర వదధ్వని!...

మెల్లగా పోయి లతమాటున నిలబడి పరిశీలనగా చూశాడు. అప్పుడే వికసించిన రోజా పుష్పంలా, పండు వెన్నెల్లో అందాలు చిందుతూ అప్సరసలా నృత్యం చేస్తూన్నదో యువతి!... పసిడి కాంతితో పరువాన్ని పండించుకుంటూన్న నవయవ్వను డొకడు ఆమె నృత్యాన్ని చూస్తూ రసోన్మత్త జగత్తులో విహరిస్తున్నాడు. పాదుషా దృష్టి ఆ యువతి నుంచి ప్రయత్నపూర్వకంగానైనా మరలినది కాదు. తా నింతవరకూ అనేక నృత్యగానాల్లో మునిగితేలాడు. జగత్ప్రసిద్ధి నొందినవర్తకుల నృత్యాన్ని సందర్శించాడు. కాని ఈనాడు, ఈ బాలికలా ఎవ్వరూ కదిలించలేక పోయారు. నర్తకులు నృత్యం చేసేవారు. తను సత్కరించేవాడు. అంతే! కాని యిట్లా మురిపించి, మరిపించి, మధురిమల్ని వర్షించే దివ్య నృత్యాన్ని — సౌందర్య రాశి చూడలే దెప్పుడూ! తన జనానాలో వందల మంది వనితలు చందమామల్లా వెలుగుతున్నారు. కానీ వా రందరూ ఈ యువతి కాలి గోరుకైనా తగరనిపించింది. ఆలోచనా తరంగా లతల్ని చుట్టుముట్టాయి. ... ఇట్లాటి నర్తకి, గాన కోకిల, సౌందర్య లతిక, తన జనానాలో ఒక్కపురు వుంటే జనానా జిగేల్ మని వెలుగుతుంది అనుకున్నాడు. వెంటనే మాలతీ లత దాటి వెన్నెలో కొచ్చి కూర్చున్నాడు.

గాలి తెరల్లో వూగినలాడే నీలి మేఘాల్ని చూస్తూ పురులు విప్పి నాట్యంచేసే వన మయూరంలా నృత్యం చేస్తున్న ఆ బాలిక పాదుషాను చూడగనే టక్కున ఆగిపోయింది. యువకుడు సంభ్రమంతో లేచాడు.

"ఆగిపోయావేం నలినీ? ...అవును పాపం చాలా అలసిపోయావు. మూర్ఛుణ్ణి, ఆమాత్రం! కనుక్కోలేకపోయాను. ఏ పాలబుగ్గలు ఎట్లా కందిపోయినవో చూడు! అంటూ ప్రేమతో ఆమెను తనలోనికి తీసుకొన్నాడు. ఆ యువతి సిగ్గుతో అతని పట్టు విడిపించుకొని గోముగా అంది:

"అదికాదు జైరా! అటు చూడు — ఆ తనెవరో మన ఏకాంతానికి భంగం కలిగిస్తూ వచ్చి ఎట్లా నిల్చున్నాడో..."

"... అదా! పోనీ — అతన్ని కూడా ఈ అందాన్ని పంచుకోమను—"

"ఊహూ — అది అంత సునాయాసంగా అందరికీ లభ్యంకాదు. దాని కర్హు లు ఒక్కరే వున్నారీ ప్రపంచంలో—" అంటూ లాలనగా అతని వక్షం మీదలు వాలిపోయింది. ఆ యువకు డామెను మృదువుగా పానిని పట్టుకుని నెమ్మదిగా నడపసాగాడు. అట్లా వాళ్లిద్దరూ కొద్ది సేపట్లోఆ లత మాటున అదృశ్యమయ్యారు. పాదుషా హృదయం చివుక్కునుండి.

యావద్భారత దేశాన్నీ పాలించే రాజాధిరాజైన తాను పొందలేనిదీ, గగన కుసుమంలా ఆతలు చూపుతూ అంతర్హితమైన ఆ దివ్య సౌందర్యరాశిని ఒక సామాన్యుడు తనదిగా చేసుకోవటం పాదుషాకు కొంచెం బాధకలిగించింది. చరచరా తిరిగి వచ్చివేశాడు.

భానూదయ మైంది. అరుణ కిరణాలు మృదువుగా ప్రకృతిని తాకుతూ జగత్సౌందర్యానికి మెరుగులు దిద్దుతున్నాయి. ఉదయ రాగ రేఖలు చల్లని మలయమారుతం వూగిసలాడుతూ ఉల్లాసాన్ని కలిగిస్తూంది. అప్పటికే పాదుషా మేల్కొని సోఫా కానుకుని కూర్చున్నాడు. దాసీ హుక్కాను తెచ్చి ముందుపెట్టింది. హుక్కాను గుడగుడ లాడిస్తూ అడిగాడు:

"వాళ్లింకా రాలేదా?"

"లేదు హుజూర్! ఈ సరికి వచ్చే వుంటారు. అరె! వచ్చేస్తున్నారు హుజూర్!" పాదుషా రెండు నేత్రాలు ఆత్రుతగా ద్వారంవైపు పరుగెత్తినై.

రాజ భటులురోనికి వచ్చేరు. అందరి ముఖాల్లోనూ ఆనందరేఖలు గోచరిస్తున్నాయి. ఆనందపులకితులైన ఆ సైనిక బృందము నడుచుకొని వస్తూ నొలికిస్తూ నిలుచుండా దామె! కారు మేఘాలు ఆమె వదనాన్ని గాఢంగా ఆవరించుకున్నాయి. పాదుషా కీడిగా హుక్కాదమ్ములాగి ఆమెవైపు చూశాడు. అట్లా మౌనంగా నిలుచుని వుండటం వెగటనిపించింది. వెంటనే సైనికులను ఆవలికి పొమ్మన్నాడు. మెత్తని మఖమల్ సోఫాను చూపిస్తూ "కూర్చో" అన్నాడు. ఆమె నెమ్మదిగా కూర్చుంది. పాదుషా నిశ్శబ్దాన్ని భంగాపరిచాడు.

"నీ పేరు?..."

"నలిని."

"అచ్చా! రాత్రి నీ అద్భుత నృత్యాన్ని గాంచి మళ్ళీ నిన్ను చూడకుండా వుండలేకపోయేను."

"ఆమె సంభ్రమాశ్చర్యాలతోతెలెత్తి చూచింది!

"ప్రభువులు వారి దయకు కృతజ్ఞురాలిని... క్షమించండి. రాత్రి ఏలినవారిని గుర్తింపలేకపోయేను.

"పరవాలేదు. కిన్నెరగానాన్ని పరిహసించే నీ గొంతు, మనస్సును మరిపించే నీ నృత్యం తిలకించి సంతోషంతో మా హృదయం పొంగిపోయింది. నలినీ! నీ అద్భుత కళా ప్రావీణ్యతకు—కోరుకో—ఏదైనా సరే..."

"నాకేమీ వద్దు ప్రభూ! ఇట్లా ప్రశాంతంగా నా జైరాజుతో ప్రకృతిమాత వొడిలో ఆడుకోనివ్వండి. ఏలినవారిదయకు పాత్రురాలైన ఈ నలిని తమనుండి ఇంకేమీ అర్థించదు!"

చక్రవర్తి నిస్తుపోయేడు! ఆ సమయంలో కోరితే తన సర్వస్వం యిచ్చివేయడానికి ఆతడు వెనుదీయకపోడు. కాని ఆమె ఏమీ కోరక పోవడంతో ఆతని వూహల్నీ ఎండమావు లయేయి.

"అట్లా జరగడానికి వీల్లేదు నలినీ! ఇంతటి కళా ప్రావీణ్యం కలిగిన నీవు ఆజ్ఞాతంగా మారుమూల అడవుల్లో ఆటలాడుతానంటే—అది కళామతల్లికి అపచారమే అవుతుంది."

"కాని... ప్రభూ! ఒక్క నిమిషము నేను కనిపించక పోతే నా ప్రియుడు పిచ్చివాడై పోతాడు."

పాదుషా హేళనగా నవ్వాడు!

"ఒక సామాన్యుని కోసం నీ భవిష్యత్తు నేతులారా నాశనం చేసుకుంటున్నావు నలినీ! నువ్వుకోరితే మహారాజులైనా నీ పాదాక్రాంతులవుతారు—నీ సౌందర్యానికి దాసోహమంటారు."

"కాని నాభళో ఎవ్వరూ జైరాజ్ కాలేరు ప్రభూ!"

"ఒహో!... ఎందుకు కాలేరూ? వానిలో ఏముందని?... సామాన్య మానవుడు!"

"అతడు సామాన్యుడే కావచ్చు. కాని ఆతనిలో గోచరించే దివ్యత్వం తమకు కనిపించదు."

చక్రవర్తి కండ్లు యీర్ష్యతో మూతలు పడ్డాయి. "సరే! నీ యిష్టం—కాని ఒక్కవరకు. పదిరోజులు మా రాజధాని నగరానికి విచ్చేసి మమ్మానందింపజేయాలి"—ఆజ్ఞాపించేడు!

"చిత్తం ప్రభూ!" అని తలవంచుకుందామె!

పాదుషా రాజధానికి తిరిగి వచ్చివేశాడు. తాను ఏరి కోరి వెంట తెచ్చుకొన్న సౌందర్య రాశిని ప్రత్యేక భవనంలో వుంచేడు! మహారాణిలా సకల రాజభోగాలూ అందుబాటులో వుంచేడు!

తన నృత్యానికి నలిని చాలా అబ్బురపడింది. నిండు సభలో తన నాట్యాన్ని ప్రశంసిస్తూంటే నేత్రాలు ఆనందంతో తళుక్కుమని మెరిసేయి. తన కళారాధన సఫలమయిందని మురిసిపోయింది. ఆ స్వల్పకాలంలోనే, ఆమురిపాల్లో తేలుతూ గతాన్ని మరిచి పోయింది. నలినీ దేవి 'జరీనా'గా మారిపోయింది. పాదుషా ఆమెకోసం తనవిలాసార్థంగా యమునా తీరంలో చక్కటి భవనాన్ని నిర్మింపజేశాడు. చక్రవర్తికి తనపై గల అనురాగానికి జరీనా చాలా మురిసిపోయింది. ఒకానొకదినమున సాయంసమయంలో—సంధ్యారుణకాంతులతో ప్రతిఫలిస్తూన్న యమునా తీరాన్ని తన విలాస మందిరము నుండి గాంచి తన్మయత్వముతో పాదుషా చెంతనే వున్న జరీనా మృదుల హస్తాన్ని లీలగా తనలోనికి తీసుకున్నాడు. ఆమెలో నిద్రాణమై వున్న తీయని కోర్కెలన్నీ తలలెత్తి మరోలోకంలో విహరించేటట్లు చేసేయి—పాదుషా చిరకాల వాంఛితం నెరవేరింది!

* * * *

ఎవ్వరో గాయకుడు రాజధాని నగరంలో ప్రవేశించేడని తెలిసింది. తన మధురగానంతో నగర వాసులనందరినీ అతడిక్కే ఆకర్షింప గలిగేడు. అతను గొంతు విప్పి పాడ్తూంటే ఆ బాలగోపాలమూ ఆత్మానుభవంతో మైమరచేరు. రాజధాని నగరమంతా ఆ నూతన గాయకుని పాటలతో మారుమ్రోగిపోయింది.

ఆ వార్త ప్రాకుతూపోయి పాదుషాకు తెలిసింది. అంతటి గాన ప్రావీణ్యం గలిగిన కళాసూర్తి ఎక్కడికి తిరుగుతూంటే తా నింతవరకూ మిన్నకుండడం తలచుకొని చక్రవర్తి చాలా నొచ్చుకొన్నాడు. మరునాటి సభలో ఆతని మధురగానామృతాన్ని తనిచూడ కృతనిశ్చయుడయేడు. నజీర్‌ను పిలిచి రేపటి రోజున జరుగబోయే గాన సభకు తగు సన్మానాలు చేయమని హుకుంజారీ చేసేడు.

మరునాడు సభాస్థలి క్రిక్కిరిసి పోయింది. పౌరులందరికీ గాయకుని పాటలు పరిచితములే కనుక ఆ గాన ప్రపంచంలో నోలలాడుటకు ప్రతివారూ ఉరకలు వేస్తుంటూ వచ్చేరు. చక్రవర్తి దర్బారొలికినూవచ్చి మనర్హనా న్నలంకరించేరు.

తెరలు తొలగినవి. గాయకుడు నెమ్మదిగా వేదికనలంకరించెడు. ఒక్కసారి నలికుల నవలోకించి వినయముగా నమస్కరించేడు. జరీనా స్త్రీల స్థానంలో కూర్చొని తనవంక తదేకదీక్షతో చూస్తున్న రాజ నర్తకిని చూచి సాలోచనముగా తలవంకించి, వీణమీట, గొంతు సారించేడు.

గానమధు వర్షించింది. శ్రోతలందరూఅచేతనులైపోయేరు. పాదుషా నోట మాట రాక సంభ్రమాశ్చర్యాలతో రాతి బొమ్మలా వుండిపోయేడు. ప్రతి వారి హృదయం మధుర భావాల్తో పొంగిపొర్లింది. ఆతడు పాడ్తూనే రాజ నర్తకి వైపు చూశాడు.

ఆమె కళ్ల నుండి అశ్రువులు ముత్యాల్లా జాలువారుతున్నాయి. వదనమంతా నీలి తెరలు కమ్ముకుని మలినమై పోయింది! ఆతను పాడుతూన్న ఆఖరి గీతం వింటూంటే ఆ హృదయాన్నెవరో ఇనుప హస్తాలతోపిండుతు న్నట్లయింది. గత స్మృతులన్నీ మనో వీధిలో తళుక్కుమన్నాయి.

గాన నభ సమాప్తమయింది. గాయకుడు వేదికదిగి పాదుషా వారి సింహాసనము వద్దకువచ్చి పాదాభివందనము చేశాడు. చక్రవర్తి కనుసన్న చేశాడు. మరు క్షణంలో అమూల్యములైన కాన్కలతని ముందుంచబడినవి. కాని అతడు వాటివేటినీ స్పృశించలేదు. నెమ్మదిగా చక్రవర్తి వైపు తిరిగి అన్నాడు.

"ప్రభూ! ఒక్క మనవి."

"ఏం ఇంకా ఏమైనా కావాలా? నీ లాంటి కళామూర్తికి ఏది యివ్వడానికైనా మేం సంసిద్ధులం."

"కాని ప్రభూ!..."

"పరవాలేదు కోరుకో."

"అయితే అడుగుతున్నాను ప్రభూ! మిమ్ము తన నృత్య, గానాల్లో నోలలాడించే రాజనర్తకి జరీనా నా నలినిని నా దానిగా చేయాలి."

"నిమన్నావూ?" చక్రవర్తి ఆకలిగొన్న సింహంలా గర్జించేడు.

"అవును ప్రభూ! నాకు మీ సువర్ణ రాసు అక్కరలేదు. నా ఆరాధ్య దేవత, హృదయరాణి నలిని—మీ జరీనా వాంఛనీయము!"

చక్రవర్తి కోపం కట్టలు తెంచుకుంది. నిండు సభలో ఇట్లాంటి కోరిక కోరి తన్నవమానించిన ద్రోహికి శిరచ్ఛేదమే తగు శిక్ష యనుకున్నాడు. వెంటనే వజీరును పిలిచి "సూర్యోదయము కాక ముందరే రాజద్రోహి శిరస్సు ఖండించమని వుత్తరవుచేసి చరచరవడిచిపోయాడు.

దివాణంలో రాత్రి పదిగంటలు కొట్టేరు. ప్రశాంతి నిండుకున్న ఆ నిశీథ సమయంలో మృదువుగా రాజనర్తకి గజ్జలు మ్రోత వినవచ్చుటలేదు. పాదుషావచ్చి జరీనాకు అవస్థతగా వుందని తెలుసుకొని తిరిగి వెళ్ళిపోయాడు. మగతగా సోఫాకు చేరగిలిన జరీనా దిండు కానుకుని కూర్చుంది. తిరిగి ఉదయం జరిగిన సంఘటనే జ్ఞప్తికి వచ్చింది. తన్ను ఆరాధ్య దైవంగా హృదయ పీఠంలో పెట్టి పూజించే జైరాజ్ ముందు నిలబడి భిక్ష అర్థిస్తున్నట్లయింది! తనకోసం, యిల్లూ, వాకిళ్ళు, తోడూ, నీడా, వదిలి ఖికారిగా మారి పోయిన ప్రియుని మహత్తర ప్రేమ విశ్వరూపందాల్చి తన్ను బాధిస్తున్నట్లు తోచింది.

'ఇంకా కొద్ది గంటల్లో ఉషారాగము వినవస్తుంది. సూర్యోదయమవుతుంది. అరుణ కాంతులు అంతటా అలుముకుంటాయి. జైరాజ్ నెత్తురు మరకలు కూడా సింధూర రేఖల్లా లే యెండల్లో తళతళ లాడ్తాయి. పాదుషా హేళనగా నవ్వుతాడు'... ఆమె నయనాల నుండి అశ్రువులు జలజలా నేల రాలినై. వెంటనే ఏదో దృఢ నిశ్చయం తోచింది. కాగితము, కలముతీసి, లేఖ వ్రాసి పాదుషా వారి మధుపాత్ర క్రింద నుంచింది. ఆ సమయంలో ఆమె రెండు నేత్రాలూ జ్యోతుల్లా మెరుస్తున్నాయి. ఆ కండ్లలో ఒకే సాధన—ఒకే లక్ష్యం— ఆ లక్ష్య సాధనలో లీనమయింది.

సూర్యోదయ మయింది. వజీర్‌వచ్చి చక్రవర్తికి వంగి నమస్కరించేడు.

"రాజద్రోహి పురితియ్యబడ్డాడు హుజూర్!"

"హు—ద్రోహికి తగిన శాస్తి జరిగింది."

"అఖరు కోరికగా దీన్ని తమ కియ్యమన్నాడు ప్రభూ" అంటూ ఒక లేఖ నందించేడు నజీర్. దాన్ని చదివి విస్మితముగా నవ్వి ఆవలకు విసిరి వేశాడు. ఇంతలో దాసి రోజుకుంటూ వచ్చింది. చక్రవర్తి కంగారుగా ప్రశ్నించాడు.

"ఏం ఏమయింది నూర్?"

"రాజనర్తకి జరీనా ఆత్మహత్య చేసుకుంది"

"నిశ్చేష్టుడయి పోయేడు పాదుషా!

"ఈ లేఖ తమ మధు పాత్రం క్రింద వుంది అంటూ లేఖ నందించింది దాసి.

గబగబా విప్పి చదువుకున్నాడు. రాతిబొమ్మలా అయిపోయేడు! అదే పాట!! తాను క్షణం క్రిందట నలిపి పారవేసిన దాన్ని తీసి మళ్ళీ చదివేడు. సందేహంలేదు.! ఒక్కటే! ఆలోచనా తరంగాలు చుట్టుముట్టేయి. క్రమంగా అంతా స్ఫురణకు వచ్చింది. నాడు మురాదాబాద్‌లో హిందూ దేవాలయం వెంత, మూర్తీ అత కావలివైపున, సండువెన్నెల్లో ఆటలాడుకుంటూ పాడుకుంటున్న ప్రేమికులపాట జ్ఞప్తికి వచ్చింది. ఆ గాయకుడెవరో గ్రహింప గలిగేను! పాదుషా హృదయం నవనీతంలా కరిగి పోయింది. కళ్ళత్రాసంలో ప్రవహించే భూతమయింది. ఆ ప్రేమికుల ప్రేమ గీతాన్ని మనసు మేలుజపంచేయాడగా అతని నేత్రాలుండి అశ్రుకణాలు జలజలా నేల రాలినై.

రాగరేఖలు ★

రచన
శ్రీ లాడగల శ్రీకృష్ణ

TEXMACO

టెక్స్‌మాకో

ఇండియాలో కాటన్ టెక్స్‌టయిల్ మెషినరి ప్రముఖ ఉత్పత్తిదార్లు

టెక్స్‌మాకో-హోవా కార్డింగ్ ఇంజన్

సగర్వంగా సమర్పిస్తున్నారు.

జపాన్‌లోని

హోవా మెషినరి లిమిటెడ్

వారి

సాంకేతిక సహాయంతో

ఇండియాలో తయారుచేయబడింది.

ఇంకను హోవా వారి నూలు వడుకు యంత్రములు బ్లోరూం లగాయితు రింగ్ ఫ్రేములవరకు—పూర్తి రేంజికి

ఏజన్సీ అగ్రిమెంటు

పొందివున్నారు.

వివరములకు దయచేసి వ్రాసి తెలుసుకొనండి.

టెక్స్‌టయిల్ మెషినరి కార్పొరేషన్ లిమిటెడ్

టెల్‌గురియా, – (24 పరగణాలు) పశ్చిమ బెంగాల్

దక్షిణ ఇండియాలో బ్రాంచి ఆఫీసు:

పోస్టు బాక్సు నం. 64. యునైటెడ్ ఇండియా బిల్డింగ్,

అవనాశి రోడ్డు, కోయంబత్తూరు (దక్షిణ ఇండియా)

టెలిఫోన్ నం. 542.

వ్యాసతీర్థం

జ్ఞానేశ్వరి — భగవద్గీత

12, 13, 14 శతాబ్దాలు మనదేశంలో ఒక విధంగా సాంఘిక విప్లవ యుగమనవచ్చు. దేశమంతటా కుల వ్యవస్థను నిర్మూలించి, మానవులందరూ ఒక్కటేననే సత్యాన్ని చాటడానికి దేశం నాలుగుచెరలా మహాజ్ఞానులు, భక్తులు అవతరించిన కాలమది. ఒక వైపు నానక్, మరొక వైపు కబీర్, ఇంకొక వైపు బసవేశ్వరుడు, వేరొక వైపు సోమనాథుడు, మధ్య దేశన అన్నమయ్య, దక్షిణాన నాయనార్లు అవతరించి మానవత్వాన్ని బోధిచేసిన కాలమది.

ఈ విప్లవ యుగంలోనే జ్ఞానేశ్వరులు ప్రతిష్ఠానపుర సమీపంలో 13 వ శతాబ్దిని అవతరించారు. చిన్ననాటినుంచి బహిష్కారం మున్నగు సంఘ దౌర్జన్యానికి గురిఅయారు. తన మహిమతో దున్నపోతుచే వేదాలు పలికించి మతమదాంధుల మదం అణిచారు. ప్రజాసామాన్యానికి భగవద్గీత పరమార్థం కరతలామలకం కావడానికి మరాఠీలో వ్యాఖ్య వ్రాశారు. దేశభాషల్లో కెల్లా మొదటి గీతా వ్యాఖ్యానం ఇదే. ఈ వ్యాఖ్య భక్తి యోగానికి, ద్వైత సిద్ధాంతానికి ప్రాధాన్యమిస్తూ రచితమైందని పెద్దలంటారు.

ఈలాటి ఉత్తమ ప్రాచీన వ్యాఖ్యను తెలుగులోకి రావలసిన అవసరాన్ని గుర్తించి శ్రీ భక్త నరసింహంగారి పుత్రులు శ్రీ సత్యనారాయణగారు అనువదించారు. భగవద్గీతకు వ్యాఖ్యలు త్రిమత భాష్యకారుల నుంచి నేటివరకు అసంఖ్యాకంగా వున్నాయి. భాష్యకార్ల వ్యాఖ్యానం తర్వాత బహుశా మొదటిదైన ఈ వ్యాఖ్య శాస్త్ర పాండిత్య దృష్టితో కాక ప్రజాసామాన్య దృష్టితో ప్రవచించబడింది గనుక జిజ్ఞాసువులు పెక్కు అమూల్య విషయాలు గ్రహించగలుగుతారు. శ్రీ సత్యనారాయణగారి ఈ ఉత్తమ కృషి మిక్కిలి ప్రశంసనీయం. పుటలు: 332. వెల: రు. 8-0-0. ప్రాప్తిస్థానం: శ్రీ వెంకటరత్నంగారు, కీర వండరీక్షేత్రం, చిలకలపూడి.

ఋతు సంహారము

రచయిత: శ్రీ దిగుమర్తి సీతారామస్వామి గారు. పుటలు: 40. ప్రాప్తిస్థానం: తరుణ సాహితి, భీమవరం. వెల తెలియదు.

ఇది కాళిదాసు సంస్కృత కావ్యానికి అనువాదం. అనువాదం దక్కుగ సాగినది. మచ్చుకు:

పెనుముప్టి లాన్చి యన రెం
దిన గుంటల ముప్తెలెత్తు నేర్పున గనన
య్యెను బందికిడుపు లేచెడు
వినువీడికి గుతిలపడుచు నిలసొరువనగన్
రచయితే దీనికి మంచి పరిచయ ప్రస్థానం కల్పించాడు.

శ్రీ దాసబోధ

సమర్థ రామదాసస్వామి శివాజీ గురువర్యుడు. ఆ నాడు వెలసిన ఈ మహాపురుషుడు శివాజీకి బోధించిన వివిధ విషయాలు ఇరువదిదశకాలు (పరిచ్ఛేదాలు) కింద విభాగించబడిన ఈ గ్రంథంలోపొందుపరిచబడ్డాయి. ప్రతిదశకం పది సమాసాలుగ విభజించబడింది.

సమర్థుల ఈ అమూల్యోపదేశాలను, శబ్దాలను- మహారాష్ట్ర భాషామాధుర్యాన్ని ఆంధ్రావళికి శ్రీ చెర్విరాల భాగయ్య కవిగారు తెలిగించి అందజేశారు. ఆంధ్రావళి దీనినుంచి లాభం పొందగలదని ఆశించవచ్చు. పుటలు: 474. వెల: ఆరు రూపాయలు. ప్రాప్తిస్థానం: చందా నారాయణశ్రేష్ఠి, జనరల్ బజార్, సికింద్రాబాద్.

శ్రీ గురుగీతాసారం

దత్తాత్రేయావతార మహాత్మ్యం కథ మనకు తెలిపే ఈ గ్రంథం "గురుచరిత్ర"అనే మహారాష్ట్ర గ్రంథానికి అనువాదం. శ్రీ మల్లాది వీరరాఘవ సోమయాజులుగారు దీనిని సరళమైన గ్రాంథిక గద్యంలో అనువదించారు. 53 అధ్యాయాల ఈ గ్రంథం పుటలు 356 వెల ఐదు రూపాయలు. ప్రాప్తిస్థానం: చందా నారాయణ శ్రేష్ఠి, బుక్ సెల్లర్, పబ్లిషర్, జనరల్ బజార్, సికింద్రాబాద్(దక్కన్).

భారతీయ వైశ్య రజతోత్సవ సంచిక

దాదాపు ఒక్క తరంగా వైశ్య కులానికి సేవ చేస్తున్న భారతీయ వైశ్య రజతోత్సవ సంచిక 'ఆంధ్రప్రభ' కార్యాలయం చేరింది.

పారిశ్రామికాభివృద్ధి, సౌరస్వతోద్యానం,